18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 27 అక్టోబర్ 2024 | పేజీలు 8



జగన్ రెడ్డి చేసిన పాపాలే

## ప్రజల మెడకు ఉరితాళ్లు

ఇంధన సర్దుబాటు చార్జీల పాపం జగన్ రెడ్డిదే..

జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు

వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ 2

### ప్రజాస్వామ్య యుతంగా నడిచే..

# ఏకైక పార్టీ టీడీపీయే..

**తూర్పులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**జగన్ పాలనను ఆయన తల్లి, చెల్లి కూడా తప్పుపడుతున్నారు**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** దేశంలోని వందల సంఖ్యలో ఉన్న జాతీయ, ప్రాంతీయ పార్టీల్లో ప్రజాస్వాయ్యయుతంగా ప్రతి ఏటా సభ్యత్వ నమోదుతో పాటుగా పార్టీలోని సభ్యులను అందరి అభిప్రాయాలను తీసుకుని ఎన్నుకునేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17, 18వ డివిజన్లల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాణిగారితోటలో శనివారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. అనంతరం వైసీపీ నాయకుడు కొప్పుల శ్రీనివాస్ చౌదరి టీడీపీ చేరగా గద్దె రామమోహన్ కండువాకప్పి ఆహ్వానించారు. అలాగే రాణిగారితోటకు చెందిన దండగుల గణేష్కు రూ.55 వేలు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జాతీయ, ప్రాంతీయ స్థాయిలో వందల సంఖ్యలో రాజకీయ పార్టీలు ఉన్నాయని వాటిలో ప్రజా స్వామ్య బద్ధంగా ప్రతి ఏటా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం తర్వాత కింది స్థాయి నుంచి పార్టీ నాయకుడిని ఎన్నుకుంటామని, మహానాడు కూడా ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటామని చెప్పారు. తాను తన కుటుంబ సభ్యులంతా ఒక్కొక్కరం లక్ష రూపాయలు కట్టి టీడీపీ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకున్నామన్నారు.



మిగతా 2లో

పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా

## ఏ.ఆర్.గ్రౌండ్స్‌లో రెండు రోజుల పాటు ఓపెన్ హౌస్






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి

2లో



నైపుణ్య గణనకు

## పటిష్ట ఏర్పాట్లు చేయాలి

2

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

**లి సీడీపీవోలు జి. మంగమ్మ, టి. నాగమణి**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఐసిడిఎస్ ప్రోజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, మిని అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకురాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అర్హులైన అభ్యర్థులు ఉద్యోగ నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని విజయవాడ రూరల్, అర్బన్ ప్రోజెక్టుల సీడీపీవోలు జి. మంగమ్మ, టి. నాగమణి లు ప్రకటనలో కోరారు. జిల్లాలోని విజయవాడ (రూరల్) ప్రాజెక్ట్ పరిధిలో రాయనపాడు 3లో ఎస్సీ కేటగిరి, 11వ డివిజన్ జక్కీపేట అంగన్వాడీ కేంద్రాలలో ఓసి కేటగిరిలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులను 5వ డివిజన్ వరలక్ష్మి నగర్ మినీ అంగన్వాడీ కేంద్రంలో ఓసి కేటగిరిలో మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టును, నున్న-10, రామవరప్పాడు-9 అంగన్వాడీ కేంద్రాలలో ఎస్సీ కేటగిరిలో, రామవరప్పాడు-5, 16వ డివిజన్ మధుసూధన నగర్, గుణదల -4 అంగన్వాడీ కేంద్రాలలో ఓసి కేటగిరిలోను, 22వ డివిజన్ భ్రమరాంబపురం అంగన్వాడీ కేంద్రంలో బీసీ-డి కేటగిరిలో అంగన్వాడీ సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు రూరల్ ప్రాజెక్ట్ సీడీపీవో జి. మంగమ్మ తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని 35వ డివిజన్ పేజోనిపేట-3లో ఎస్సీ కేటగిరీలో, 38వ డివిజన్ గుప్తా సెంటర్‌లో బీసీ-బి కేటగిరీలో, 40వ డివిజన్ నులకపేట-2లో ఓసీ కేటగిరిలో, 43వ డివిజన్ యు.ఎస్.నగర్-4లో ఓసి కేటగిరిలో, 44వ డివిజన్ పేర్రాజు చెరువు-2లో ఓసి కేటగిరిలో, 55వ డివిజన్ వించిపేట-6లో బీసీ-ఈ కేటగిరిలో, 24వ డివిజన్ కస్తూరిబాయిపేటలో ఎస్సీ కేటగిరిలో, 25వ డివిజన్ కొత్త వంతెన-2లో ఓసి కేటగిరిలో, 32వ డివిజన్ ఆర్. ఎల్ పేట-1లో ఓసీ కేటగిరిలో, 32వ డివిజన్ ఆర్. ఎల్ పేట-2లో ఎస్సీ కేటగిరిలో, 36వ డివిజన్ వేంకటేశ్వర మన్యంలో ఓసి కేటగిరిలో, 58వ డివిజన్ సింగ్ నగర్-9లో ఓసి కేటగిరిలో, 58వ డివిజన్ అజిత్ సింగ్ నగర్-12లో బిసి-బి కేటగిరిలో, 59వ డివిజన్ లూనా సెంటర్- 3లో బీసీ-ఎ కేటగిరిలో, 59వ డివిజన్ ఎస్.సీ ఎస్.టి కాలనీలో ఎస్టీ కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-1లో బిసి-ఏ కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-15లో ఓసి కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-16లో ఓసి కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-20లో ఓసి కేటగిరిలో, 63వ డివిజన్ రాజీవ్ నగర్ 7లో ఓసీ ఆర్థికంగా బలహీన వర్గం కేటగిరిలో అంగన్వాడి సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు అర్బన్ ప్రాజెక్ట్ సిడిపివో టి. నాగమణి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పైన తెలిపిన అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు జులై 1, 2020 నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరములలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానిక వివాహితరాలు అర్హులన్నారు. అర్హత గల అభ్యర్థినులు అంగన్వాడి ఆయా పోస్టుల కొరకు కుల ధృవీకరణ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ లను దరఖాస్తు ఫారమ్ తో జత చేసి నవంబర్ 5వ తేది సాయంత్రం 5 గంటల లోపు కాసూరులో గల సి.డి.పి.ఓ. విజయవాడ రూరల్ అర్బన్ కార్యాలయంలో వ్యక్తిగతముగా అందజేయాలని సి.డి.పి.ఓ లు జి. మంగమ్మ, టి. నాగమణి లు ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పెద్దదిక్కుగా చంద్రబాబు





**పార్టీ సభ్యులకు అండగా ఉంటా**

**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే భరోసా**

**జగ్గయ్యపేట,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 50% ఓటర్లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకోవడమే లక్ష్యంగా అందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి నాయకులతో కలిసి ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపును ఒక అదృష్టంగా భావించి ఆయన సంతృప్తి చెందేలా ప్రతి ఒక్కరం సభ్యత్వ నమోదును చేపడుదామని ఆయన తెలిపారు. అనుకోని ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే సొంతవారే పట్టించుకోని ఈ రోజుల్లో చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దదిక్కుగా తమ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటున్నారని తెలిపారు. చనిపోయిన వెంటనే మట్టి ఖర్చుల కింద రూ 10,000 ఇవ్వడమే కాకుండా ఐదు లక్షల ప్రమాదభీమా అందజేయనున్నారని తెలిపారు. గతంలో ప్రమాదపు శాత్తు మరణిస్తే 2,00,000 ఇవ్వడం జరిగిందని దానిని చంద్రబాబు నాయుడు ఐదు లక్షల వరకు పెంచడం జరిగింది. శనివారం నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయా గ్రామాల నాయకులు ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్పుకోవడానికి కృషి చేయాలన్నారు. అధిక సభ్యత్వాలు చేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గొల్లపూడిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు శ్రీకారం చుట్టారు. ముందుగా వన్ సెంటరులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు అక్కడినుంచి గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంకు (టీడీపీ కార్యాలయం) కాలినడకన చేరుకున్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు జోహార్ అన్న ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ నినాదాల హోరు. టీడీపీ సభ్యత్వ నమోదుతో పసుపుమయంగా మారిన గొల్లపూడి.మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024, నేటి నుంచి ప్రారంభమైంది. కార్యకర్తల సంక్షేమం చూసే మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలలో రికార్డు సృష్టించేలా పనిచేద్దాం.తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్, టెలిగ్రామ్ లేదా https://telugudesam.org/membership వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు. పార్టీకి విరాళాలను కూడా అందించవచ్చు. అందరూ ఉద్యమ స్ఫూర్తితో తెలుగుదేశం సభ్యత్వాలను నమోదు చేసుకోవాలి. పేదల సంక్షేమం, ఏపీ సమగ్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యం. రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రెండేళ్ల కాల వ్యవధిలో రూ.5లక్షల ప్రమాద బీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్య, ఉపాధి కోసం సాయాన్ని తెలుగుదేశం పార్టీ కల్పిస్తోంది. రూ.1లక్ష చెల్లించి జీవితకాలం పాటు శాశ్వత సభ్యత్వం కూడా పొందవచ్చు.సభ్యత్వ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం



పార్టీ కుటుంబ సభ్యులు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి.



## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని ఐతవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని మాజీ హోం శాఖ మంత్రి,ఐతవరం గ్రామ పెద్దలు వసంత నాగేశ్వరరావు కి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ అందజేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ. అంకురావు, మొద్దుకూరి రామారావు, ముప్పూర్ణయ్య, సుండు వెంకటరావు, గోపాల్, నాయకులు పాల్గొన్నారు.





## జగ్గయ్యపేట సీఐగా పోలాకి వెంకటేశ్వర్లు బాధ్యతలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** పట్టణ సీఐగా పోలాకి వెంకటేశ్వర్లు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వర్లు గతంలో విజయవాడ 2 టౌన్, 1 టౌన్ కమిషనర్ పీఆర్వోగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంపై తనకు అవగాహన ఉందని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు,మీడియా వారు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనని సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## వాహనదారులు కచ్చితంగా రూల్స్ పాటించాలి



**కోడూరు, మేజర్ న్యూస్ :** వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రూల్స్ పాటించాలని, లేనియెడల జరిమానాలను విధించడం జరుగుతుందని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. శనివారం సాయంత్రం కోడూరు ప్రధాన సెంటర్లో వాహనాలు తనిఖీలను సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానా విధించి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు కూడా పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ఆటోలు ట్రాక్టర్ నడిపేటప్పుడు లౌడ్ స్పీకర్లు పెట్టవద్దని ఆయన తెలిపారు. ఎక్కడైనా లౌడ్ స్పీకర్లు పెట్టి ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి భద్రత సూచనలను పాటించాలని ఆయన కోరారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలుపై వీఏఏ విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల వెలుగు ఆఫీస్ లో ధాన్యం కొనుగోలు పై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం తాసిల్దార్ బి విజయప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పై విధులు, సాంకేతిక అంశంలపై శిక్షణ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది విషయ పరిజ్ఞానం పెంపొందించుని రైతులకు నాణ్యమైన, మెరుగైన సేవలను అందించాలని తెలియజేసారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.మురణకృష్ణ, పిఏసిఎస్ సీఈఓ లు పాల్గొన్నారు.



## కేయూలో కొత్త ఆకర్షణలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయంలో నాక్ బృందం పరిశీలన వల్ల కొన్ని అదనపు హంగులు సమకూరాయి. బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలు గ్రీన్ పార్క్, బయోడైవర్సిటీ పార్క్, ఆక్వా చెరువు,ఆక్వాఫోనిక్ యూనిట్, వర్మి కంపోస్టు కేంద్రంలు ఏర్పాటు చేశారు. వీటి వల్ల విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకుని మరింత విజ్ఞానం పెంచుకుంటారని విభాగ అధిపతి డా ఎల్ సుశీల ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. బయోటెక్నాలజీ విభాగంలో పనిచేస్తున్న ఆచార్య మారుతి, సహ ఆచార్య డా వీర బ్రహ్మచారి, డా మాధురి. డా సురేష్, డా స్వరూపా, డా కిషోర్ కృషితో వీటిని ఏర్పాటు చేశారు.

## రోడ్ల మరమ్మత్తులకు రూ.కోటీ 80 లక్షలు మంజూరు

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఆర్.అండ్.బీ రోడ్ల మరమ్మత్తులకు రూ.కోటీ 80 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చల్లపల్లి - నడకుదురు రోడ్డు మరమ్మతులకు రూ.15 లక్షలు, నాగాయలంక మండలం భావదేవరపల్లి - సంగమేశ్వరం రోడ్డు మరమ్మతులకు రూ.పది లక్షలు, నాగాయలంక - నాలి రోడ్డు మరమ్మతులకు రూ.30 లక్షలు, చల్లపల్లి మండలం రామానగరం - నడకుదురు రోడ్డు మరమ్మతులకు రూ.40 లక్షలు, గుడివాడ - చల్లపల్లి - కొత్తపాలెం రోడ్డు మరమ్మతులకు రూ.30 లక్షలు, రామానగరం - నడకుదురు రోడ్డు మరమ్మతులకు రూ.25 లక్షలు, నాగాయలంక మండలం టీ.కొత్తపాలెం - గుల్లలమోద రోడ్డు మరమ్మతులకు రూ.30 లక్షలు మంజూరైనట్లు వివరించారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డిలకు బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో ప్రధాన రహదారుల సమస్య కొంతమేరకు పరిష్కారం అవుతుందన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని

# వేగవంతం చేయాలి

**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్ శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు మద్దతుగా శాసనసభ్యులు తంగిరాల సౌమ్యను మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని నియోజకవర్గంలో ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల పనులు చక్కగా జరుగుతున్న తీరును తంగిరాల సౌమ్య



కి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం మాపై నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. అందులో భాగంగానే ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థిగా మంచి వ్యక్తి,విద్యావేత్త ఆళ్ళపాటి రాజేంద్రప్రసాద్ ని



మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేయడం చాలా సంతోషం. రాజా చాల మృదుస్వభావి,సౌమ్యులు చాలా పట్టుదలతో పని చేసే వ్యక్తి. నందిగామ నియోజకవర్గం నుంచి ఇప్పటికే 2500 ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమము పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ రోజు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు మద్దతుగా విచ్చేసిన రాష్ట్ర మాజీ సైనికులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ఓటరు నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలనీ పార్టీ క్యాడర్ కు తంగిరాల సౌమ్య సూచన చేసారు.

# 15 మందికి రూ.6,48,069లు సీఎం ఆర్ఎఫ్ సహాయం మంజూరు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజవర్గం లోని పలు గ్రామాలు చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 6,48,069 సహాయం చెక్కులను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పరిధిలోకి రాని వైద్య సేవలు పొందిన పేదలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఘంటసాలకు చెందిన కోదాటి నాంచారయ్య కు రూ.లక్షా అరవై వేలు, నాగాయలంక మండలం కమ్మనమోలు కు చెందిన నక్కా ఆంజనేయులు కు రూ.74,424లు, మోపిదేవి మండలం కోసూరువారి పాలెం గ్రామానికి చెందిన కోసూరు ఝాన్సీలక్ష్మికి రూ.65,018లు, నాగాయలంక కు చెందిన దాడి సాయికుమారు కు రూ.57,724లు, మోపిదేవి మండలం కే.కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి పావనికి రూ.35వేలు, అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన జరుగు నాగలక్ష్మికి రూ.27,070లు, ఘంటసాల మండలం చిట్టూర్పుకు చెందిన ముక్కు నాగమ ల్లేశ్వరికి రూ.30,786లు, మోపిదేవి మండలం పె దప్రోలుకు చెందిన మోర్ల నాగమణికి రూ.23,400లు, పెద్దకళ్లేపల్లికి చెందిన గన్నారపు వాసుదేవకు రూ.38,727లు, అవనిగడ్డ మండలం చిరువోలులంకకు చెందిన మత్తి పుష్పావతికి రూ.18వేలు, కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన అద్దంకి ఇందిరకు రూ.35వేలు, నాగాయలంక మండలం ఎదురుమొండికి చెందిన కొక్కిలిగడ్డ గోవిందరాజులుకు రూ.12వేలు, కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన కోసూరు మాధవికి రూ.30,920లు, చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నార్నే సత్యనారాయణకు రూ.22వేలు, ఘంటసాల కు చెందిన మంగమ్మ అమృతకు రూ.18 వేలు ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందచేశారు.

## జనాభా లెక్కల మరచి పశు గణన ఏంటి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జనాభా గణన ను పక్కన పెట్టీ ప్రభుత్వాలు పశు గణన తో కాలక్షేపం చేయడం ఏమిటని వైకాపా నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2010 లో జరిగిన జన గణన ఆధారంగానే నేటికీ పంచాయతీలకు కేంద్ర నిధుల కేటాయింపు జరుగుతోందని, దీని కారణంగా పంచాయతీలకు కేంద్రం నుంచి అందే సాయం కేవలం ఆరాకొర గానే అందుతోంద ని అన్నారు. పశు గణన కు తాము వ్యతిరేకం కాదని ఆ గణన వల్ల పశు పోషకులకు ఏమైనా ప్రయోజనం ఉంటే తాము ఆహ్వానిస్తామని కానీ జనాభా లెక్కలు లేకపోవడంతో పంచాయతీల్లో పారిశుధ్యానికి, ప్రజా రోగ్యానికి అందాల్సిన నిధులు అందకుండా పోతున్నాయని ముందుగా కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలు తీసి ప్రజల ఆరోగ్యానికి, పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్భాటంగా పశు గణన ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీయేలో కీలకంగా ఉన్నందున జనాభా లెక్కలు తీసేలా కేంద్రంపై వత్తిడి తేవాలని ఆయన హితవు పలికారు.

## కానూరు పంచాయతీలో మినీ గోకులం నిర్మాణానికి భూమి పూజ చేసిన గొపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు గ్రామ పంచాయితీలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ మినీ గోకులం నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో అన్ని రంగాలతో పాటు పాడిపరిశ్రమ కూడా దెబ్బతింది. గతంలో టీడీపీ ప్రభుత్వం తెచ్చిన మినీ గోకులాలను జగన్ సర్కార్ నుంచి సరైన ప్రోత్సాహం లేక పశుపోషకులు, జీవాల పెంపకందారులు తీవ్ర అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అన్నదాతల సమస్యలతో పాటు పశుపోషకులు, కోళ్ల రైతుల కష్టాలను తీర్చేందుకు మినీ గోకులాలను మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. గోకులం నిర్మాణానికి 90% ఉపాధి హామీ నిధులు,10% మాత్రమే లబ్ధి దారుడు భరించాల్సి వస్తుందని ఆయన చెప్పారు.సదరు కార్యక్రమంలో చిటికినేటి అయ్యప్ప, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, బోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి సభ్యత నమోదు కార్యక్రమాన్ని శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం, రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించారు. రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయినరోజే అంత్యక్రియలకు రూ.10 వేలు, కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందిస్తుంది. నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి తన సభ్యత్వం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పునరుద్ధరించు కున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కోడూరు నిహాన్ చౌదరి జన్మదినోత్సవ వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా), కృష్ణదీపిక దంపతుల కుమారుడు విహాన్ చౌదరి జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు చిరు వ్యాపారులకు శనివారం తోపుడు బండ్లు అందజేశారు.మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం చిన్నారి నిహాన్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు సమక్షంలో కేకును కట్ చేశారు.గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వెల్వడం గ్రామానికి చెందిన 15 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు.దీనివల్ల వారికి జీవనోపాధి కలుగుతుందని, జన్మదినోత్సవాల సంధర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమని శాసనసభ్యులు కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పేదలను ఆదుకుంటున్న ట్రస్ట్ నిర్వాహకులకు అభినందించారు. ప్రతిఒక్కరూ ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుకు రావాలని సూచించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# %రాష్ట్రస్థాయి పోటీలకు పులిగడ్డ గురుకుల పాఠశాల విద్యార్థులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పులిగడ్డ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్టీపీ కుమార్ శనివారం చెప్పారు. ఈనెల 22వ తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లా జగ్గయ్య పేట జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పాఠశాల క్రీడల పెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో జూనియర్స్ విభాగంలో పి. భువనేశ్వర్, పీనియర్స్ విభాగంలో బి.ఎలీష, డి.మనోజ్ కుమార్ క్రీడానైపుణ్యం ప్రదర్శించుట ద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 25న జిల్లాస్థాయిలో నిర్వహించిన అథెలిటిక్స్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో గురుకులానికి చెందిన విద్యార్థులు భువనేశ్వర్, (100మీటర్ల పోటీలో ద్వితీయ స్థానం) హై జంప్, లాంగ్ జంప్ లో ( ప్రథమ) పి. చంద్రశేఖరనాయక్ (200మీటర్ల ప్రథమ), ఎన్. అనీల్(600మీటర్లలో ద్వితీయ) సాధించినట్లు చెప్పారు.

**సీనియర్స్ విభాగంలో..**

బి.ఎలీష (1500మీటర్ల ప్రథమ, 800మీటర్ల ద్వితీయ) ఆర్. వరుణ్ (200మీటర్ల ప్రథమ, లాంగ్లింప్ ద్వితీయం), టీ.రాహుల్ (400 మీటర్ల ద్వితీయ,), సీహెచ్. సాయిరామ్'800 మీటర్లో ద్వితీయం), వి. విజయ్ కుమార్ (3000మీటర్ల ద్వితీయ), కె.తేజిత్ (5000మీటర్ల ద్వితీయం) సాధించడం ద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు కుమార్ వివరించారు. వీరంతా త్వరలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను,వారికి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు వీర కుమార్ ను ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

# పశు గణన విజయవంతం చేయండి






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 21వ అఖిల భారత పశు గణన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పశుగణన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గేదెలు, ఎడ్లు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందుల పెంపకందారులు తమ జీవాల సమాచారం అధికారులకు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సకాలంలో అందించి పశుగణన విజయవంతం చేయాలని కోరారు. అవనిగడ్డ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బీ.సాంబశివరావు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 28 వరకు పశు గణన కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో, పట్టణాలలోని పశువులు, గేదెలు, ఎడ్లు, గొర్రెలు, మేకలు, పందులు తదితర వాటి సంఖ్యను పశుగణన లెక్కిస్తారన్నారు. పశుగణన ద్వారా పశు పోషకులకు ప్రభుత్వం మరింత సహకారం అందించే అవకాశం ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా పశు గణన సిబ్బందికి ఎమ్మెల్యే చేతులమీదుగా సర్వే మెటీరియల్ అందచేశారు. కార్యక్రమంలో చల్లపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.నందకిషోర్, కోడూరు, వేకనూరు, నాగాయలంక, మోదుమూడి పశు వైద్యాధికారులు డాక్టర్ ఎండీ.షఫీ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సాయి మౌనిక, డాక్టర్ సుధారాణి, సిబ్బంది మమత, రమేష్ పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 2024 - 26 సభ్యత్వాలను పామర్రు పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న సభ్యత్వాల కంటే ఎక్కువగా సభ్యత్వాలను నమోదు చేయించాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత వహించాలని కోరారు. దేశంలోనే ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని దాన్ని తిరిగి సభ్యత్వ నమోదు ద్వారా నిరూపించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తమ సభ్యత్వాలను తిరిగి నమోదు చేసుకోవడంతో పాటు కొత్త వారిని కూడా సభ్యులుగా చేర్చేందుకు కృషి చేయాలని కోరారు. మండల, గ్రామస్థాయి నాయకులు నిత్యం సభ్యత్వ నమోదుపై పర్యవేక్షణ చేయాలన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల సభ్యులకు లభించే అవకాశాలను కూడా వారికి వివరించాలని కోరారు. గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్న ప్రమాద బీమా ప్రస్తుతం ఐదు లక్షలకు పెంచడం జరిగిందని, అలాగే సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ఎవరైనా మరణించినట్లయితే మట్టి ఖర్చులు కింద పదివేల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ భరోసాగా ఉంటుందనే విషయాన్ని నాయకులు వివరించాలన్నారు. గత 130 రోజుల పాలన చూసిన ప్రజలు పార్టీ సభ్యులు కాకపోయినా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారని, వారందరినీ సభ్యులుగా చేర్చే బాధ్యత స్థానిక నాయకులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి, లింగమనేని రామలింగేశ్వర రావు, జక్కా శ్రీనివాసరావు, పరసా సుబ్రహ్మణ్యం, వల్లూరుపల్లి గణేష్ కుమార్, చాట్ల రమేష్, మండవ వెంకటేశ్వరరావు, గుత్తికొండ పద్మ, లాజరస్ లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు చిత్రపటానికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.



## పజల సమస్యలకు సత్వర పరిష్కారం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో సంయుక్త పరిశీలన చేస్తేనే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. శాఖధిపతుల సమన్వయంతో ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయడం వల్ల వ్యర్థాలు, సి అండ్ డి వేస్ట్, తొలగించుట, తాగునీటి పైప్లైన్ల మరమ్మతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు సత్వరమే పరిష్కరించవచ్చని అన్నారు. అలాగే ప్రతి సచివాలయం పరిధిలో కూడా పట్టణ ప్రణాళిక సానిటరీ, ఎమినిటీస్ సెక్రటరీలు ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేసి ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## నూతన ఇరిగేషన్ డీఈఈని సత్కరించిన కూటమి నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సబ్ డివిజన్ ఇరిగేషన్ డి ఈ ఈ గా బాధ్యతలు చేపట్టిన పులిగడ్డ వెంకటేశ్వరరావును కోడూరు మండల కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం పులిగడ్డలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఆయనను కలిసి మండలం లో ని సాగునీటి సమస్యల గురించి ఆయనతో చర్చించారు. అనంతరం ఆయన ను శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు ఆనంద రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు,సిద్దినేని అశోక్ నాయుడు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, యలవర్తి వెంకన్న, కడవకొల్లు రంగ, సనకా సుబ్బారావు, కడవకొల్లు నాగేంద్రబాబు, కడవకొల్లు శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ సూచనల మేరకు రెడ్ క్రాస్ భాగస్వామ్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించినట్లు అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషనులో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ మురళీధర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ టీ.ఎస్.ఎస్.బాలాజీ ప్రారంభించారు. పోలీసులు, విద్యార్థులు, యువత 50 మంది రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, జిల్లా కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, సీఐ యువ కుమార్, ఎస్ఐ శ్రీనివాస్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ టీవీ గిరి, జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన కొనకళ్ళ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 21వ అఖిల భారత పశు గణన ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో వారి ప్రారంభోత్సవ కార్యక్రమములో జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఏపీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పశుగణన వాల్ పోస్టర్లను ప్రారంభోత్సవం చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్ సి హెచ్ నరసింహులు, పశుసంవర్ధక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ బీజేపీ సీట్లు పంపిణీ




**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రం యొక్క రాజధాని ఉన్నత స్థితిలో ఉండాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అలా ఉండాలంటే ఇతర రాష్ట్రాలతో కేంద్ర రాజధానితో అనుసంధానమై ఉండాలని దానికి ప్రధానం రవాణా సౌకర్యం సౌకర్యవంతంగా ఉండాలని తద్వారా ప్రజలకు సౌకర్యం మెరుగుపడి ప్రజలు తమ యొక్క పనుల కోసం రాజధాని ప్రాంతానికి వచ్చి తిరిగి తమ ప్రాంతానికి వెళ్లి చక్కబెట్టుకుంటారని బిజెపి నందిగామ అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆంధ్ర రాజధాని అమరావతిని ఆర్థిక రాజధాని ముంబైతో దేశ రాజధాని ఢిల్లీతో అనుసంధానం చేయడం కోసం 2450 కోట్లతో తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి నందిగామ నియోజకవర్గం పరిటాల మీదుగా రాష్ట్ర రాజధాని అనుసంధానం చేస్తూ గుంటూరు జిల్లా నంబూరు దగ్గర ప్రధాన ట్రాక్ తో కలపటం ద్వారా ఆంధ్ర రాజధాని ప్రాంతాన్ని మిగతా దేశం తో అనుసంధానించడం వల్ల దేశంలోని ప్రజలందరికీ ఆంధ్ర రాష్ట్ర రాజధానితో అనుబంధం ఏర్పడుతుందని జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, విశ్వకర్మ కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు శివ నరసింహారావు,సీనియర్ నాయకులు ముక్కుపాటి నరసింహారావు,వాచస్పతి డాక్టర్ సత్యనారాయణ కేతేపల్లి ప్రసాద్ దేవత వెంకటేశ్వరరావు, అనుమోలు శ్రీనివాసరావు,సీనియర్ సిటిజన్ ప్రసాదరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు.




## లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**పామర్రు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసేందుకు పామర్రు లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం పామర్రు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల పాఠశాలల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలు నాటిన అనంతరం కుమార్ రాజా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వివిధ రంగాల్లో చేస్తున్న సేవలు పలువురికి ఆదర్శప్రాయంగా ఉన్నాయన్నారు. మండల పరిధిలోని రాపర్ల జిల్లా పరిషత్ పాఠశాల, స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏఎన్ఎం పబ్లిక్ స్కూల్ తదితర ప్రాంగణాల్లో మొక్కలను నాటారు. లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ ఉపద్రష్ట రాంబాబు దాతృత్వంతో సుమారు 100 మొక్కలను నాటినట్లు అధ్యక్షులు నవులూరి వీర వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మధుసూదన్ రావు, విక్టర్ పాల్, డాక్టర్ అప్పారావు, కూనపురెడ్డి చంద్రశేఖర్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు నిర్ణయం పట్ల హర్షం



**కోడూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లోని డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ కోసం రాష్ట్రంలోని 26 జిల్లా కేంద్రాలలోనూ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్ సవిత శనివారం ప్రకటించడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నాగాయలంకలోని మత్స్య భవనం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ తాను అక్టోబర్ 14 బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని డీఎస్సీ బీసీ అభ్యర్థుల కోసం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం పట్ల బీసీసంక్షేమ శాఖా మంత్రి ఎస్ సవితతో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు తక్షణం అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయ్యాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కర్రి కృష్ణమూర్తి, నాగిడి తాతారావు పాల్గొన్నారు.

## కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**జగ్గయ్యపేట,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని షేర్ మహ్మద్ పేట, పట్టణంలో వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ శనివారం దరఖాస్తు ఫారాలను అర్హులైన పట్టభద్రులకు సీఐటీయూ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక పట్టణంలో వివిధ ప్రవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. టీచర్స్ కో–ఆపరేటివ్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు జరుగుతుందని ఓటరుగా నమోదు చేసుకునుటకు 2021 నాటికి గ్రాడ్యుయేషన్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారు అర్హులని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ ఓటరు నమోదు కేంద్రంలో ఆన్లైన్, ఆఫ్లైన్ లలో సేవలు అందుబాటులో కలవని, అప్లికేషన్లు కావలసినవారు, ఆన్లైన్లో అప్లై చేయదలచుకున్న వారు స్థానిక టీచర్ కో–ఆపరేటివ్ కార్యాలయములో సంప్రదించలని కోరారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేయబోయే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. శాసన మండలిలో కార్మికుల హక్కులు, ప్రజా సమస్యల, నిరుద్యోగ సమస్యలుపై నిత్యం పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీలనీ అన్నారు.మరియు వారు బలపరిచే అభ్యర్థులను గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ ప్రణయ్ తేజ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, మండల నాయకులు కోట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ల్యాబ్‌గ్రోన్ డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ ప్రారంభం

**జి కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడలో శేషసాయి కళ్యాణ మండపం, 1వ ఫ్లోర్, ఓల్డ్ యం, బిల్డింగ్, బందరు రోడ్డులో ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కూడా శాసనసభ్యులు కృష్ణప్రసాదుతో పాటు పాల్గొన్నారు. ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ యజమానులు శ్రీరాం సీతారాంమూర్తి, శ్రీరాం జయరాముదుఆహ్వానం మేరకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు. మెగా షో రూమ్ యాజమాన్యంతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి పశువైద్యాధికారి డాక్టర్ అభిలాష్



**గంపలగూడెం, అక్టోబర్ 26, మేజర్ న్యూస్:** పాడి రైతులు తమ పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నెమలి వెటర్నరీ డిస్పెన్సరీ పశువైద్యాధికారి డాక్టర్ అభిలాష్ సూచించారు. గంపలగూడెం మండలంలోని నెమలి ప్రభుత్వ పశువైద్యశాలలో శనివారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువుల్లో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవులు, గేదెలు గర్భం దాల్చని క్రమంలో తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. చలికాలంలో పశువులు ఎదకు వచ్చే సమయంలో కట్టు నిలవకపోవడంతో దీర్ఘకాలికంగా చూడికి దూరంగా ఉంటాయని, పరీక్షలు నిర్వహించి ఉచితంగా అవసరమైన మందులు అందించడంతోపాటు, మేలు జాతి ఆవులు, గేదెలకు కృత్రిమ గర్భధారణ చేపడతామని అభిలాష్ తెలిపారు. ఈ శిబిరంలో 45 పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రైతులు పాడి పశువుల పోషణకు మేలు జాతి గడ్డిని పెంచుకోవడం వల్ల పాడి పరిశ్రమలో అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ పాలకమండళ్ళలో చోటు కల్పించటం పట్ల నాయీ బ్రాహ్మణుల హర్షం



**పామర్రు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయీ బ్రాహ్మణులకు దేవాలయాల పాలక మండలి వర్గంలో స్థానం కల్పించినందుకు పామర్రు నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణులు శనివారం పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో ముందుగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, బీసీ సాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ రాష్ట్ర సమితి సమాజం అధ్యక్షులు దాలిపర్తి ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆముదాలపల్లి గోపాలకృష్ణ లతో పాటు నాయి బ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

## నీరు తగ్గిన తర్వాతే ఇసుక తవ్వకాలు జరపాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామాలలో గల ఇసుక క్వారీలలో ఇసుక తవ్వకాలను నీళ్లు తగ్గిన తర్వాతే త్రవ్వకాలు జరపాలని తహసిల్దార్ బి. విజయ్ ప్రసాద్ సూచించారు. ఆయన మాట్లాడుతూ కృష్ణా నది ప్రవాహం పెరిగిన కారణముగా ఇసుక అవసరమైన ప్రజలు వారు నీరు తగ్గిన తరువాత మాత్రమే ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ తో మాత్రమే ఇసుక రవాణా జరపవలసినదిగా ఎటువంటి యంత్రాలు వాడి ఇసుక రవాణా జరపకూడదని కేవలం మనుషులతో మాత్రమే జరపాలని తెలిపారు. అలాగే ఇసుకను గుట్టలుగా నిలువ చేసి అమ్మకాలు జరపరాదు. అట్లు ఉల్లంగించిన ఎడల ప్రభుత్వం వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు భాద్యులగుదరని తహసిల్దార్ తెలిపారు.

## రాములమ్మకు ఘన నివాళులు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం పరిధిలోని పాపవినాశనం గ్రామ సర్పంచ్, జనసేన నేత మునిపల్లి బుజ్జి మాతృమూర్తి మునిపల్లి రాములమ్మ (80) కు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఘంటసాల మాజీ సర్పంచ్ అంతే జగదీష్ విచార వ్యక్తం చేశారు. శనివారం రాములమ్మ భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలదండ వేసి ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ. శే. రాములమ్మ మాజీ సర్పంచ్ బుజ్జికి రాజకీయంగా ఎదిగడానికి ఎన్నుముకగా ఉన్నారని, గ్రామంలో ప్రతి ఒక్కరితో అన్యోన్యంగా మెలగటం ఆమె సంస్కృతికి నిదర్శనం అన్నారు ఆమె మరణం ఆయన కుటుంబానికి గ్రామానికి తీరని లోటని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు

# ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి




పామర్రు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ : ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తమ బాధ్యతలను విస్మరించడం విచారకరమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం పెదపారుపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది. దీనిపై ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రజల నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజా అవసరాల కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశాలకు హాజరు కాకపోవడం వారి బాధ్యతరాహిత్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ఎవరైనా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా ప్రజల మన్ననలు పొందాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశం వాయిదా పడినప్పటికీ వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 52 సిసి రోడ్లను త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ రామ్మోహన్రావుకు సూచించారు. అలాగే వివిధ గ్రామాల్లో ఉన్న తాగునీటి సమస్యలపై ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ షహనాజ్ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేందుకు సంయుక్తంగా కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు.

అనంతరం పలు గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన ఎండిఓ టీ. సీతా మహాలక్ష్మికి వాటిని పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాసిల్దార్ కే. రంగారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండల పరిధి లోని అన్నేరావుపేట గ్రామ పంచాయతీలో అన్నేరావుపేట తండా వారు నిర్వహించు వాలీబాల్ టోర్నమెంట్ శనివారం సాయంత్రం తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దారుఢ్యానికి ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులకు సహకారం అందించే దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత విజయవాడ పార్లమెంటు నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు చిట్టేటి కృష్ణ, నరెడ్ల బాలకృష్ణారెడ్డి, ఉయ్యూరు సుకుమార్ రెడ్డి, శ్యామల కోటిరెడ్డి, ప్రణయ్, మారగాని స్వామి, భరోతు నాగరాజు, మాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** శనివారం స్థానిక రామానాయుడు పేట లోని శ్రీ బాలాజీ విద్యాలయం విద్యార్థులు (5వ తరగతి) క్షేత్ర పర్యటనలో భాగంగా మచిలీపట్నంలో రైతు బజార్లు సందర్శించారు. విద్యార్థులు వివిధ కూరగాయ ధరలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది రైతు బజార్ను 1999లో స్థాపించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్థాపించిన రైతు బజార్ గత 24 సంవత్సరాలుగా వినియోగదారులకు అతి తక్కువ రేట్లకే తాజా కూరగాయలు ఇతర అనుబంధారాలను దళారీలు లేకుండా రైతులే విక్రయిస్తున్నారని అన్నారు. ఆరవ తరగతి విద్యార్థుల క్షేత్ర పర్యటనలో భాగంగా సిరి పాజిటివ్ ఫ్లెక్స్ అండ్ బ్యానర్స్ సందర్శించారు. సియాన్ మిజంతా ఎల్లో కలర్స్ తో పాటు బ్లాక్ కలర్ ఉపయోగిస్తూ మనకు కావలసిన బ్యానర్స్ ఆర్ట్స్ తయారీ అవుతాయని బ్యానర్లలో గల రకాలు గురించి ఏ యుగంధర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐదో తరగతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన సురేఖ, భువనేశ్వరి, ఎస్ విజయలక్ష్మి, సిహెచ్ రాఘవరావు, అలాగే ఆరవ తరగతి విద్యార్థి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులైన జేఎన్ఆర్, విజయలక్ష్మి, రేఖ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 77 అర్జీలు




**గంపలగూడెం, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని వినగడపలో శనివారం జరిగిన రెవెన్యూ సర్వేసులు 77 అర్జీలు వచ్చినట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు తెలిపారు. మండల వ్యాప్తంగా జరిగిన రీ-సర్వే గ్రామాల్లో అనుకోకుండా మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సుల నిర్వహణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

## బుడమేరు వరద బాధితులకు ఆర్థిక సహాయం



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన, సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, పరుచూరి వనజ తదితర కుటుంబాలకు 80,016 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు గత నెలలో 200 కుటుంబాలకు వంట సామాగ్రి, మూడు రోజులు శిబిరాలలో భోజనం ఏర్పాటు, నిత్యవసర వస్తువులు కూరగాయలు, మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూర్యదేవర మురళి, నెల్లూరి వీరయ్య, బోయపాటి మహేశ్వరి, పరుచూరి సాంబశివరావు, గోల్డ్ షాప్ రాజేష్, పరుచూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ



**పామర్రు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. కూడేరు గ్రామానికి చెందిన షిరిడి సాయి సేవ సమాజ్ అధ్యక్షులు దొడ్డి పూర్ణచంద్రరావు దాతృత్వంతో వీటిని ఏర్పాటు చేశారు. శనివారం సుమారు 15 వేల రూపాయల వ్యయంతో సమకూర్చిన విద్యార్థులకు నోట్ ప్యాడ్స్, పెన్నులు పాఠశాలకు అవసరమైన ఇతర సామాగ్రి దాత పూర్ణచంద్రరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్వికే స్వామి, గ్రామ పెద్దలు పోపూరి శ్రీనివాస గుప్త, సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం ఆర్డీవోకి రాటకొండ చంద్రశేఖర్ వినతి పత్రం అందజేత

**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** 19వ వార్డు హనుమంతుపాలెం గ్రామం లో గల స్మశాన వాటిక, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు నిమిత్తం, నందిగామ నుంచి హనుమంతుపాలెం వెళ్లే రోడ్డు మార్గం మరమ్మత్తులు గురించి పలు సమస్యలు ఆర్డిఓ అధికారి బాలకృష్ణ కి హనుమంతుపాలెం గ్రామ యువ నాయకుడు రాటకొండ చంద్రశేఖర్ అందజేశారు..గతంలో మున్సిపాలిటీ అవ్వకముందు హనుమంతుపాలెం రోడ్డు పంచాయతీ రాజ్ పరిధి ఇప్పుడు మున్సిపాలిటీ అయిన తర్వాత నందిగామ నగర మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకురావాలని ఆర్డీవో కే బాలకృష్ణ కి తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము టిడిపి నాయకులు హనుమంతుపాలెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్రిత సాయిలో క్యాంపస్ ప్లేసిమెంట్స్

**కంచికచర్ల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన స్పైడర్ ఎలక్ట్రికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలియ చేసారు. శనివారం జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో హైదరాబాద్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు కళాశాల బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులను కంపెనీ తరుపున అసోసియేట్ ఇంజినీర్స్ గా ఎంపిక చేశారు 2.4 లక్షల వార్షిక వేతనం తో ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ, కరెస్పాండంట్ కె.రామ మోహన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## డీఎస్పీని సన్మానిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, సర్పంచ్, ఎంపీపీలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కఠోర దీక్షతోనే ఉత్తమ ఫలితాలు సాధించగల్గుతారని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ అన్నారు. చల్లపల్లి విజయక్రాంతి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్బిఎల్. క్రాంతి కళాశాలల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంగా మెలుగుతూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్లు ప్రసంగించారు. అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు.

## చల్లపల్లిలో ఆటోను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి నారాయణరావు నగర్లో గోవాడ నాగార్జునకు చెందిన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారు జామున పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఎప్పటిలాగానే రాత్రి ఇంటిముందు తన ఆటోను పార్కింగ్ చేసుకోగా, ఎవరో కావాలనే ఆటోను దగ్ధం చేశా రని నాగార్జున తెలిపారు. ఆటో పాక్షికంగా దగ్ధమైంది. ఈఘటనపై చల్లపల్లి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం తెలిపారు

## నేడు చల్లపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

**చల్లపల్లి, అక్టోబరు 26 మేజర్ న్యూస్ :** క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం చల్లపల్లి పడమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ బళ్లా జయప్రకాష్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచీ మధ్యాహ్నాం రెండు గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. జనరల్ ఫిజీషియన్, ఎలివి. ప్రసాద్ ఆసుపత్రి వారిచే అప్తమాలజీ, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్లకు సంబంధించిన వైద్యనిపుణులు శిబిరానికి వచ్చి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తారనీ, కళ్లజోళ్లు అవసరమైన వారికి కళ్లజోళ్లు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ గంధ్రాలయ చైర్మన్ గోరెపాటి గోపించంద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్జ్ 'అక్కుమహంతి రాజా 39 వ డివిజన్ ఇన్చార్జ్ కట్టా అంజిబాబు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎపి యస్ ఆర్ టి సి చైర్మెన్ కోనకళ్ళ నారాయణరావు అదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభమైంది. 39వ డివిజన్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూ.లక్ష రూపా యలు కట్టిన వారికి టీడీపీ నుండి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. కేవలం రూ.100రూపాయిలుతో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అమలు కానుంది. గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా దాన్ని రూ.5లక్షలకు పెంచాం. సభ్యత్వం కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000లు అందించబడుతుంది. వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పామర్తి వెంకటేశ్వర రావు 40 వ డివిజన్ ఇన్చార్జ్ రాజులపాటి నాగబాబు, మెట్టు సూరిబాబు, గాదె శ్రీనివాస శర్మ, గన్నం. నాగబాబు, కొండేటి సుబ్రమణ్యం, వీరంకి రాజేష్,మెట్టు పూర్ణ, ఎద్దు సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా అర్బన్ మార్కెట్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకానికి జింఖానా గ్రౌండ్స్ వద్ద గల అనుగ్రహ దేవి గుడి వద్ద, పటమట రైతు బజార్ వద్ద విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ను యు సి డి విభాగం వారు ఏర్పాటు చేశారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్లో స్వయం సహాయక బృందం మహిళలందరూ తాము తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించటమే కాకుండా ఉత్సాహభరితంగా అమ్మకాలు చేశారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏర్పాటు చేస్తున్న మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా మహిళా సాధికారతమే కాకుండా మహిళలకు ఆర్థికంగా స్థిరపడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మెప్మా అర్బన్ మార్కెట్లో ఇంచార్జ్ పి వో యు సి డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్లత, యు సి డి సిబ్బంది తదితరులు సందర్శించారు.

# ముగిసిన ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 21 సోమవారం మొదలైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులు వారం రోజులపాటు నేటితో ముగిశా యని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయకుమారి తెలియ జేశారు. విద్యార్థులకు ఈ వారం రోజుల పాటు జావా, పైతాన్ వంటి వాటిలో కోడింగ్ తరగతులను వర్సిటీ తరపునుండి విద్యార్థుల తరుపున ఎటువంటి ఖర్చు లేకుండా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఆర్. శ్రీనివాసరావు చొరవతో ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టాలెంట్ షైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ నుండి ఉదయ్ అనే కోడింగ్, ప్రోగ్రామింగ్ నిపుణుడు ఇంజనీరింగ్ లోని ఈసీఈ, సిఎస్ఈ విద్యార్థులతో పాటు ఎంసీఏ, ఎంటెక్ విద్యార్థులకు కూడా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన పైతాన్, జావా వంటి కోడింగ్ నైపుణ్యాలను నేడున్న పోటీ పరీక్షలకి సరిపోయేవిధంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈరోజు శిక్షణా తరగతుల ప్రాంగణానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు విచ్చేసి విద్యార్థులను అడిగి ఈ వారం రోజుల తరగతులు ఉపయోగకరంగా ఉన్నది లేనిది తెలుసుకున్నారు.. శిక్షణా తరగతులు జరిగిన తీరును కొంతమంది విద్యార్థులతో ఆయన మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో టెక్నికల్ విద్యార్థులకు శిక్షణ తరగతుల యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం చివరి రోజు కావడంతో ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# జల వనరుల శాఖలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జల వనరుల శాఖలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. అవనిగడ్డ సబ్ డివిజన్ జల వనరుల శాఖ డీఈఈ గా బాధ్యతలు చేపట్టిన పులిగడ్డ వెంకటేశ్వరరావు శనివారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏడు ప్రధాన ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి రూ.38 కోట్ల 75 లక్షల అంచనాతో పంపిన ప్రతిపాదనలకు పరిపాలన పరమైన అనుమతులకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మిగిలిన ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి, ప్రస్తుత మరమ్మత్తులకు అంచనాలు రూపొందించి అనుమతులకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎడ్లంక, ఎదురు మొండి దీవులు కోతకు గురి కాకుండా రక్షణ చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంట కాలువలకు సర్ ప్లస్ ఎస్కేప్స్ ఏర్పాటు ఆవశ్యకత గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. నిధుల విడుదలకు అనుగుణంగా లాకులు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. కరకట్టల బలోపేతానికి తగిన పనులకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పలు చోట్ల యూటీలను పునర్నిర్మించాల్సిన పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కరకట్ట లు, కాలువ గట్ల ఆక్రమణల పై సంబంధించిన శాఖలతో కలిసి దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు రాంకుమార్, రవితేజ, టీ.ప్రసాద్, చిరంజీవి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ఆదేశానుసారం శనివారం 19 డివిజన్ లబ్బీపేట ఏరియాలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గద్దె క్రాంతి, డివిజన్ పార్టీ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్, ఎస్ ఫిరోజ్, ఎండి ఖలీల్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ, ఎస్.కె కలాం, గఫారి, గఫార్, గఫూర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత జాతీయ పశుగణన ప్రారంభం



**నందిగామ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్:** డివిజనల్ పశు సంవర్ధక శాఖ డిడి. డాక్టర్ మోసెస్ వెస్లీ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ పశుగణన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిడి. డాక్టర్. మోసెస్ వెస్లీ మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జాతీ య పశు సంవర్ధక శాఖ వారు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారితో అనుసంధానం చేసుకుని ప్రతి గ్రామంలో పశు గణన ను 2024 అక్టోబర్ - 25 నుండి 2025 ఫిబ్రవరి - 28 వ తేదీ వరకు 4 నెలల పాటు నిర్వ హించడం జరుగుతుందని తెలియజేశారు. గేదెలు, ఆవులు,మేకలు, గొర్రెలు, ఇలా 16 రకాల పశువులు,జీవాల సంఖ్యను లెక్కించి సంబందిత యాప్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి డిడి. డాక్టర్.మోసెస్ వెస్లీ పశుగణన కర్తలకు సహాయ కిట్లు అందజేశారు.పాడి రైతులు అంతా పశు గణన అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడి.డాక్టర్వెంగళ రావు, ఏడి. డాక్టర్ కృష్ణమూర్తి, వి.ఏ.యస్.డాక్టర్. ప్రదీప్చంద్ర పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ వారిని దర్శించిన నూతన సీఐ వెంకటేశ్వరరావు



**జగ్గయ్యపేట, అక్టోబర్ 26,మేజర్ న్యూస్ :** పట్టణంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా వెంకటేశ్వర రావు పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంనకు విచ్చేసి పూజా కార్యక్రమములు ఆయన నిర్వహించారు. ముత్యాలమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు అప్పన మణి కుమార్, సెక్రటరీ కొత్త రమేష్ కుమార్, ట్రెజరర్ అప్పన పిచ్చయ్య, కమిటీ సభ్యులు నోముల శివకుమార్, కొంకిమళ్ళ సురేష్, దేవస్థాన పురోహితులు సాంబశివ శాస్త్రి,సర్కిల్ ఇన్స్పెక్టర్ కి దేవాలయం తరఫున పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999